

వర్ధన్నపేట సర్కిల్ పరిధిలో

వరుస రోడ్డు ప్రమాదాలు..

4


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..








సంపుటి - 2 సంచిక - 167 శనివారం 20 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts





# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి



## వారికి మద్దతు, భద్రతనిస్తాం

### భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టిస్తాం

### : పీఏఎఫ్ఐ 12వ వార్షిక సదస్సులో సీఎం ఎ.రేవంత్‌రెడ్డి

న్యూఢిల్లీ **సెప్టెంబర్19 (జర్నలిస్ట్ వార్త):** 'తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతున్నాం. పెట్టుబడిదారులకు మద్దతుగా నిలుస్తాం. ఇక్కడ పెట్టే పెట్టుబడులకూ భద్రత ఉంటుంది. పెట్టుబడులు పెట్టి తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాడిక్కడ పబ్లిక్ ఎఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా (పీఏఎఫ్ఐ) 12వ వార్షిక సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. .మిగతాది 2లో...

# ఆల్మట్టి ఎత్తు పెంపుతో మరణశాసనమే

## రైతు వ్యతిరేక కాంగ్రెస్‌పై మహోద్యమ నిర్మాణం

### : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




2లో.

# ఇందిరమ్మ ఇండ్ల కోసం లంచమడిగితే ఫోన్ చేయండి

## 24 గంటల్లో చర్యలు

### ఇండ్లు ఇవ్వకుండానే చెల్లింపులు చేసిన నలుగురు అధికారుల సస్పెన్షన్

### పాత బాకీ కింద జమ చేసే బ్యాంకులపై చర్యలు

### : రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2లో.

# ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరిక నిర్మూలన

## రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం

## మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను ప్రారంభించిన సీతక్క

హైదరాబాద్, **సెప్టెంబర్19 (జర్నలిస్ట్ వార్త):**
ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తాం, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే పేదరికం అంతం అవుతుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం కల్పించడం తమ సంకల్పమని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. హైటెక్ సిటీలోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి .మిగతాది 2లో...



# వర్షాలతో అప్రమత్తం

## వచ్చే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి

## అధికారులతో మంత్రి పొన్నం టెలీకాన్ఫరెన్స్

హైదరాబాద్, **సెప్టెంబర్19 (జర్నలిస్ట్ వార్త):** నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు.. తీసుకుంటున్న చర్యలపై జిహెచ్ఎంసి, హైడ్రా, పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్, జిల్లా రెవెన్యూ, విద్యుత్, హెల్త్ వివిధ విభాగాల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలో గత మూడు రోజులుగా పలు ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తుండటం వల్ల ప్రజల ఇబ్బందులు పడుతుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వచ్చే మూడు రోజుల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు విధుల్లో ఉండాలని ఆదేశలు జారీ చేశారు. లోతట్టు- ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందుల గురించి పిర్యాదులు చేస్తే వెంటనే స్పందించాలని ఆదేశించడం జరిగింది . ప్రజలు పిర్యాదు చేసే టోల్ ఫ్రీ నెంబర్‌లను.. టీ-వీలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలిసేలా చేయాలని కోరారు. పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించడం జరిగింది.


# వీధి వ్యాపారికి, సీఈఓకి ఒకే టెక్నాలజీ

## టెక్నాలజీనే దేశంలో అతిపెద్ద ఈక్వలైజర్ అన్న ప్రధాని మోదీ

## వీధి వ్యాపారి, కార్పొరేట్ అధికారికి ఒకే యూపీఐ విధానమని వెల్లడి

## అంత్యోదయ స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ పథకం : మంత్రి అశ్విని వైష్ణవ్

## గుజరాత్ అనుభవంతో దేశంలో డిజిటల్ విప్లవమని వ్యాఖ్య




న్యూఢిల్లీ, **సెప్టెంబర్19 (జర్నలిస్ట్ వార్త):**
దేశంలో టెక్నాలజీనే అతిపెద్ద ఈక్వలైజర్ (సమానత్వ సాధనం) అని, ఇది వీధి వ్యాపారి నుంచి కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ వరకు ప్రతి ఒక్కరికీ సాధికారతను అందించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రాసిన ఒక వ్యాసానికి ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో స్పందించారు.గతంలో ప్రభుత్వ పత్రం కావాలంటే ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు టెక్నాలజీ పుణ్యమా అని అన్నీ మొబైల్ ఫోన్‌లోనే అందుబాటులోకి వచ్చాయని అశ్విని వైష్ణవ్ తన వ్యాసంలో వివరించారు. మిగతాది 2లో...

# చంద్రబాబును కలవడంలో ఎలాంటి దాపరికాలు లేవు

### : కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి

### కేటీఆర్ లోకేశ్‌ను ఎందుకు కలిశారో చెప్పాలని నిలదీత

### చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్న




2లో.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ విచారణ..

## ఆరుగురికి మళ్లీ నోటీసులు

### పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ విచారణ ప్రారంభం

### బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు

### ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలకు కూడా నోటీసుల జారీ

### మరింత సమాచారం అందించాలని ఇరు పక్షాలను కోరిన స్పీకర్

### ఎమ్మెల్యేల సమాధానాలకు ఇప్పటికే బీఆర్ఎస్ కౌంటర్ దాఖలు



2లో.

# రెండు రోజుల ముందుగానే దసరా సెలవులు..

## ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవులు

### ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం నిర్ణయం

### రెండు రోజుల ముందుగానే ప్రారంభం కానున్న సెలవులు

### ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేశ్ ప్రకటన



2లో.

# రెండు రోజుల ముందుగానే దసరా సెలవులు..

**అమరావతి, సెప్టెంబర్19 (జర్నలిస్ట్ వార్త):** ఏపీలోని పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ ఏడాది దసరా సెలవుల తేదీలలో మార్పు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ కంటే రెండు రోజుల ముందే, అంటే ఈ నెల 22 నుంచే సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయుల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ విషయాన్ని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన వెల్లడించారు. "పాఠశాలలకు దసరా సెలవులు ఈ నెల 22 నుంచి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని టీడీపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు నా దృష్టికి తీసుకొచ్చారు. వారి కోరిక మేరకు విద్యా శాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకున్నాం. ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకూ దసరా పండుగ సెలవులు ఇవ్వాలని నిర్ణయించాం" అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. వాస్తవానికి, విద్యాశాఖ ముందుగా జారీ చేసిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా సెలవులు ఉన్నాయి. అయితే, తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అదనంగా రెండు రోజులు సెలవులు లభించనున్నాయి. అక్టోబర్ 3న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. ప్రభుత్వ నిర్ణయం పట్ల ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)
ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ సమస్య ఉన్నా, తాము డ్రగ్స్‌ను కంట్రోల్ చేశామని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని తెలిపారు. పరిపాలన చేసేందుకు రాజకీయ సంకల్పం ఎంతో అవసరమని అన్నారు. భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలనేది మా ఆలోచన అని చెప్పారు. దేశంలో యంగెస్ట్ స్టేట్ (కొత్త రాష్ట్రం) తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణకు, హైదరాబాద్‌కు ఘనమైన చరిత్ర ఉందని, తెలంగాణ సర్వతోముఖాభివద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని అన్నారు. 2025 డిసెంబర్ 9న తెలంగాణ విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తామని తెలిపారు.

తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా విభజించామని, కోర్ అర్బన్ ఏరియాలో కోటి మంది నివసిస్తున్నారని అన్నారు. ఇక్కడ కాలుష్యకారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలిస్తున్నామని, సెమీ అర్బన్ ఏరియాను తయారీ రంగం జోన్‌గా (మాన్యుఫాక్చర్) నిర్ణయించామని చెప్పారు. తెలంగాణలో అభివృద్ధికి తగినట్టు 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లు పొడిగించాలని నిర్ణయించామన్నారు. ప్రస్తుతం ఐదు లక్షల మంది మెట్రోలో పయనిస్తున్నారని, దానిని 15 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. సబర్మతీ తీరంలా మూసీని మారుస్తామనీ, అందుకు మూసీ పునరుజ్జీవంపై దృష్టి సారించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నామని, 2027 నాటికి హైదరాబాద్ లో ఎలక్ట్రిక్ వాహనాలే ఎక్కువగా ఉండనున్నాయని చెప్పారు. అందుకే ఈవీలకు రాయితీలు ప్రకటించామని తెలిపారు. రాష్ట్ర అవసరాలకు తగినట్టు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం జరుగుతుందన్నారు. భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని, విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీకి అనుసంధానత కల్పిస్తామని అన్నారు. తెలంగాణలో సేంద్రీయ పంటలు పండుతున్నాయని తెలిపారు.

యువతకు జ్ఞానంతో పాటు నైపుణ్యం అవసరమని, వారిలో ఆ నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని అన్నారు. మహాత్మాగాంధీ యంగ్ ఇండియా స్ఫూర్తిని అనుసరిస్తున్నామనీ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో చదువుకున్న వాళ్లకు మంచి ఉద్యోగాలు వస్తాయని సీఎం పేర్కొన్నారు. స్పోర్ట్స్‌లో దక్షిణ కొరియా వంటి చిన్న దేశాలకు వచ్చే మెడల్స్ చూస్తే ఆశ్చర్యం కలుగుతోందని, ఒలింపిక్స్ పతకాల సాధనే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని అన్నారు. తెలంగాణ భూపరివేష్టిత రాష్ట్రం (ల్యాండ్ లక్డ్) కావడంతో ఓడ రేవు లేదని, మచిలీపట్నం ఓడరేవు అనుసంధానా నికి ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే.. దానికి సమాంతరంగా రైల్వే లైన్ మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నామని వివరించారు. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం తెలంగాణే చేస్తోందని, వ్యాక్సిన్ల తయారీలో హైదరాబాద్ ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాలతో అమెరికాకే ఎక్కువగా నష్టమని సీఎం అన్నారు. ట్రంప్ ఒకరోజు మోడీ నా ఫ్రెండ్ అంటారని, మరో రోజు అడ్డగోలుగా సుంకాలు వేస్తారని విమర్శించారు. తెలంగాణలోనూ ఒక ట్రంప్ ఉండేవారని, ఆయనను తెలంగాణ ప్రజలు పక్కన పెట్టారని కేసీఆర్‌ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. రాత్రి వచ్చిన ఆలోచనను తెల్లారే అమలు చేయడం సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు.

**సీఎం రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ భేటీ**

ఢిల్లీలో సీఎం ఎ.రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ పిలిప్ డి.ముర్పీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విద్యా, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్ (సినిమా రంగం), మౌలిక వసతులు (మెట్రో%ౌ% పట్టణ రవాణా), మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాలపై వారు చర్చించారు. తెలంగాణ విజన్ ఏ2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని సీఎం న్యూజెర్సీ గవర్నర్‌కు వివరించారు. అదే విధంగా ఐటీ, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్ర ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. భేటీలో గవర్నర్ సతీమణితో పాటు న్యూజెర్సీ ప్రతినిధులు పాల్గొన్నారు. అదే విధంగా సీఎంతో అమెజాన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ చేతన్ కృష్ణస్వామి భేటీ అయ్యారు.

# ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరిక నిర్మూలన

(మొదటి పేజీ తరువాయి)
దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రాంగణాన్ని ఆరంభించిన మంత్రి సీతక్క వెంట స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బాలల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభ, వ్యవసాయ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు సీఈవో కాత్యాయిని, స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, ఊ÷ఔ-ఐశశి సీఈవో సీతా పల్లచోళ తదితరులు పాల్గొన్నారు. సాంప్రదాయ కళాకారులు ఘన స్వాగతం పలకగా, డప్పుల చప్పుళ్లతో మారుమోగిన ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంలో తెలంగాణ చరిత్ర, పోరాటాలకు చెందిన కళారూపాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టు-కున్నాయి. మహిళా సంఘాలు ఏర్పాటు- చేసిన స్టాల్స్ ను మంత్రి సీతక్క స్వయంగా స్టాల్స్‌ను సందర్శించి మహిళలతో మాట్లాడి ఉత్పత్తులను కొనుగోలు చేశారు. సరస్ మేళా ప్రారంభోత్సవంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ హైటెక్ సిటీ వంటి విలువైన ప్రదేశాన్ని గ్రామీణ మహిళల చేతివృత్తులు, ఉత్పత్తుల ప్రదర్శన కోసం కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి మహిళను కోటీ-శ్వరురాలిని చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ. 27 వేల కోట్ల రుణాలను సమకూర్చినట్లు- వెల్లడించారు. మహిళలు బ్యాంకుల నుంచి తాము తీసుకున్న రుణాలను 98 శాతం రీపేమెంట్ చేస్తున్నారని, అందువల్ల బ్యాంకులు మరింత ఉత్సాహంగా సహకరిస్తున్నాయని మంత్రి తెలిపారు. చిరు వ్యాపారాలతో ప్రారంభమైన మహిళా శక్తి ఇప్పుడు పెద్ద వ్యాపారాల్లో అడుగుపెడుతోందని, నారాయణపేటలో మహిళా సమాఖ్య విజయవంతంగా పెట్రోల్ బంకును నడుపుతోందని, ఆరు నెలల్లో రూ. 15.50 లక్షల ఆదాయం సంపాదించిందని పేర్కొన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టులు, పలు వ్యాపారాలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని, మహిళలు సంతోషంగా ఉంటే కుటు-ంబం, సమాజం సంతోషంగా ఉంటు-ందని అన్నారు. మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు ఆకాశాన్ని చీల్చి అంతరిక్షంలోకి వెళ్ళగలరని నిరూపించారని గుర్తుచేసిన మంత్రి, మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని హామీ ఇచ్చారు. బ్యాంక్స్ రుణాల ద్వారా వడ్డీ వ్యాపారుల దోపిడీని అడ్డుకున్నామని, మహిళా సంఘాలు క్రమశిక్షణ, నమ్మకానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని చెప్పారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యమని, ఈ ప్రయత్నం తరహాలోనే హైదరాబాద్‌లో మరికొన్ని ప్రదేశాలను కూడా మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు కేటాయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కోటీ-శ్వరులుగా ఎదగాలని పిలుపునిచ్చిన మంత్రి సీతక్క, ఈ సందర్భంగా మహిళా సంఘాలకు లోన్లు సులభంగా అందజేస్తున్న పలువురు

# ఆల్మట్టి ఎత్తు పెంపుతో మరణశాసనమే

## రైతు వ్యతిరేక కాంగ్రెస్‌పై మహౌద్యమ నిర్మాణం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ ॱ **సెప్టెంబర్19 (జర్నలిస్ట్ వార్త):** ఆల్మట్టి ఎత్తు పెంపుతో తెలంగాణకు కర్నాటక కాంగ్రెస్ మరణశాసనం రాసి దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చే కుట్ర చేస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో జల్సాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. దాని ఎత్తు పెరిగితే కృష్ణా జలాల్లో తెలంగాణ శాశ్వతంగా హక్కు కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టులో కేసుండగా కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గపు నిర్ణయం తీసుకుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారు? మహారాష్ట్ర సీఎం స్పందించినా రేవంత్‌కు చలనం రాదా? 5 ఫీట్ల ఎత్తు పెంచడానికే రూ.70 వేల కోట్ల నిధుల్ని ఖర్చు చేస్తుంటే, 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93 వేల కోట్లు ఖర్చు చేయడంలో తప్పేం ఉంది? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్నాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుని మూడు రోజులైనా రేవంత్ రెడ్డికి చలనం లేదని విరుచుకుపడ్డారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదనీ, కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. ఈ కుట్రపై ముఖ్యమంత్రి రేవంత్‌తో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలని సూచించారు. కర్నాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? అని ప్రశ్నించారు. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రను వెంటనే అడ్డుకోకపోతే రైతులతో కలిసి మహౌద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎందుకు పనికిరాకుండా పోతుందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో 90 శాతం పనులు పూర్తైన పాలమూరు రంగారెడ్డి పథకం నిర్వీర్యమవుతుంటే రేవంత్ చూస్తూ ఊరుకోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతేకాదు కర్నాటక నుంచి కృష్ణా నీళ్లు రాకపోతే జూరాలే నిండదన్న కేటీఆర్, రేవంత్ మొదలుపెట్టిన నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోత ల పథకం కూడా పడావు పడుతుందని హెచ్చరించారు. ఆల్మట్టి ఎత్తు పెంపు ఖర్చుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేసిన అవినీతి ఆరోపణలను కేటీఆర్ తిప్పికొట్టారు. కేవలం ఐదు అడుగుల ఎత్తు పెంచేందుకు అవసరమైన భూసేకరణ కోసమే రూ.70 వేల కోట్లు ఖర్చు చేయడంతో పాటు లక్షా 30 వేల ఎకరాల భూమిని సేకరిస్తున్నామని కర్నాటక ప్రభుత్వం చెపుతుందని తెలిపారు. మరి 5 అడుగుల భూసేకరణకే అంత ఖర్చయితే, 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 203 కిలోమీటర్ల టన్నెల్స్, 1,700 కిలోమీటర్ల కాలువలు, 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93 వేల కోట్ల ఖర్చు చేయడంలో తప్పేం ఉందని ప్రశ్నించారు. ఆల్మట్టి ఎత్తు పెంపు అంశం సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉందని కేటీఆర్ గుర్తుచేశారు. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్-2 ఇచ్చిన అనుమతిపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసిందని తెలిపారు. ఎత్తు పెంపుతో మన రైతాంగ హక్కులు దెబ్బతింటాయని వాదించి స్టే తెచ్చిందని తెలిపారు. 2014లో తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ పోరాటాన్ని కొనసాగించి సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసి ఆ స్టే కొనసాగేలా చేశారని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును బలిపెట్టి గోదావరి జలాలను ఏపీకి ధారాధత్తం చేస్తున్న రేవంత్‌రెడ్డి ఇప్పుడు కృష్ణా జలాలను కర్నాటకకు దోచిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలోని రెండు జీవనదులపై తెలంగాణ రైతుల హక్కులను కాలరాస్తున్న ఈ దుర్మార్గ జలదోపిడీకి వ్యతిరేకంగా న్యాయపోరాటం చేయడంతో పాటు రైతులతో కలిసి బీఆర్ఎస్ మహౌద్యమాన్ని నిర్మిస్తుందని స్పష్టం చేశారు.

# వీధి వ్యాపారికి, సీఈఓకి ఒకే టెక్నాలజీ

(మొదటి పేజీ తరువాయి)
దీనిపై ప్రధాని స్పందిస్తూ, "ఇండియా స్టాక్, యూపీఐ, జామ్ ట్రినిటీ, కొవిన్ వంటి కార్యక్రమాలతో ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి ప్రజల జీవితాలను మార్చాయి. పాలన మెరుగుపడటంతో పాటు ప్రపంచ వేదికపై భారత్ పాత్రను బలోపేతం చేశాయి" అని మోదీ తెలిపారు. అంతకుముందు తన వ్యాసంలో... ప్రధాని మోదీ దార్శనికతలో టెక్నాలజీకి ఎలాంటి అంతరాలు లేవని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. "ముంబైలోని ఒక వీధి వ్యాపారి, ఒక కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ ఇద్దరూ ఒకే యూపీఐ చెల్లింపుల వ్యవస్థను వాడుతున్నారు. ఇదే అసలైన సమానత్వం. క్యూలో నిల్చున్న చివరి వ్యక్తికి కూడా ఫలాలు అందాలనే 'అంత్యోదయ' స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ కార్యక్రమం రూపుదిద్దుకుంది" అని ఆయన పేర్కొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ ప్రారంభించిన ప్రయోగాలు, దేశవ్యాప్త డిజిటల్ విప్లవానికి పునాది వేశాయని ఆయన అభిప్రాయపడ్డారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు జ్యోతిగ్రామ్, నర్మదా కాలువపై సోలార్ ప్యానెళ్లు, ఇ-ధర, స్వాగత్ వంటి పథకాలతో టెక్నాలజీని పాలనలో భాగం చేశారని వైష్ణవ్ గుర్తుచేశారు. 2014లో ప్రధాని అయ్యాక గుజరాత్ అనుభవాన్ని దేశవ్యాప్తంగా అమలు చేశారని అన్నారు.

దీనిలో భాగంగా ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాలైన 'ఇండియా స్టాక్'కు రూపకల్పన జరిగిందని తెలిపారు. 'జామ్' (జన్ ధన్-ఆధార్-మొబైల్) త్రయంతో 53 కోట్లకు పైగా ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకువచ్చారని వివరించారు. ఆధార్ ద్వారా 142 కోట్ల మందికి డిజిటల్ గుర్తింపు లభించిందని, ప్రభుత్వ సేవలు సులభతరం అయ్యాయని చెప్పారు. ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) విధానంతో దళారుల వ్యవస్థకు తెరపడిందని, దీనివల్ల ఇప్పటివరకు రూ. 4.3 లక్షల కోట్లకు పైగా ప్రజాధనం ఆదా అయిందని ఆయన తన వ్యాసంలో స్పష్టం చేశారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ విచారణ..

**సెప్టెంబర్19 (జర్నలిస్ట్ వార్త):** )తెలంగాణలో తీవ్ర రాజకీయ చర్చకు దారితీసిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ విచారణ ప్రక్రియను ప్రారంభించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై స్పీకర్ దృష్టి సారించారు. ఈ విచారణలో భాగంగా, పార్టీ మారిన ఎమ్మెల్యేలతో పాటు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలకు కూడా ఆయన తాజా నోటీసులు జారీ చేశారు. పార్టీ మార్పునకు సంబంధించి మరిన్ని వివరాలను సమర్పించాలని ఈ నోటీసుల్లో కోరారు. స్పీకర్ నుంచి నోటీసులు అందుకున్న వారిలో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఉన్నారు. గతంలో స్పీకర్ పంపిన నోటీసులకు ఈ ఆరుగురు ఎమ్మెల్యేలు ఇప్పటికే తమ సమాధానాలను సమర్పించారు. అయితే, ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాధానాలపై బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, కేపీ వివేకానంద, చింతా ప్రభాకర్ గత సోమవారం అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ ఉపేందర్‌రెడ్డికి రిజాయిండర్లు (వివరణకు ప్రతి వివరణ) అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు చట్టం నుంచి తప్పించుకోలేరని, ప్రజల దృష్టిలో వారు దొంగలుగా మిగిలిపోయారని వారు వ్యాఖ్యానించారు. "రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసులో మూటలతో దొరికి తప్పించుకున్నారు, మేము తప్పించుకోలేమా అని వీరు అనుకుంటున్నారు. ఇక్కడ తప్పించుకున్నా న్యాయస్థానం ముందు తప్పించుకోలేరు. వీరి నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయం. వారికి రాజకీయ భవిష్యత్తు లేకుండా ప్రజలే తీర్పు చెబుతారు" అని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. స్పీకర్ తాజా నోటీసులతో ఈ వ్యవహారం మరోసారి రాజకీయంగా వేడెక్కింది.

# చంద్రబాబును కలవడంలో ఎలాంటి దాపరికాలు లేవు

## : కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, **సెప్టెంబర్19 (జర్నలిస్ట్ వార్త):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ముఖ్యమంత్రి హోదాలోనే కలిశానని, ఆ సమావేశంలో ఎలాంటి దాపరికం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్‌ను ఎందుకు కలవాల్సి వచ్చిందో వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ, గతంలో చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు హైదరాబాద్‌లో ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారని, ఆ సమయంలో కేటీఆర్ వారిని అణచివేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. "లోకేశ్ తమ సోదరుడి వంటి వారని చెప్పే కేటీఆర్, చంద్రబాబు కష్టాల్లో ఉన్నప్పుడు కనీసం స్పందించలేదు. పైగా నిరసన తెలిపిన వారిపై చర్యలు తీసుకున్నారు" అని ఆయన విమర్శించారు. తనపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానంగానే తాను కేటీఆర్, లోకేశ్ భేటీ విషయాన్ని ప్రస్తావించాల్సి వచ్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. "నన్ను, చంద్రబాబును ఒకటేనని ప్రచారం చేస్తున్నారు. అందుకే కేటీఆర్, లోకేశ్ ఎందుకు కలిశారో చెప్పాలని అడిగాను" అని ఆయన వివరించారు. తన వ్యాఖ్యలకు నారా లోకేశ్‌తో ఎలాంటి సంబంధం లేదని, లోకేశ్‌ను చీకట్లో ఎందుకు కలిశారో కేటీఆరే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తున్నాం. విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ- ఏర్పాటు- చేస్తాం. హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ పిలిప్ డి.ముర్పీ ఢిల్లీలో శుక్రవారం భేటీ- అయ్యారు. విద్యా, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్, మౌలిక వసతులు , మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి... న్యూజెర్సీ గవర్నర్ చర్చించారు. తెలంగాణ విజన్ 2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి వివరించారు. ఐటీ-, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. భేటీలో గవర్నర్ సతీమణితో పాటు- న్యూజెర్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

-----

# ఇందిరమ్మ ఇండ్ల కోసం లంచమడిగితే ఫోన్ చేయండి 24 గంటల్లో చర్యలు

**ఇండ్లు ఇవ్వకుండానే చెల్లింపులు చేసిన నలుగురు అధికారుల సస్పెన్షన్**

**పాత బాకీ కింద జమ చేసే బ్యాంకులపై చర్యలు : రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్ **సెప్టెంబర్19 (జర్నలిస్ట్ వార్త):** ఇందిరమ్మ ఇండ్ల కోసం లంచమడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 18005995991కు కాల్ చేసి వివరాలను తెలియజేస్తే 24 గంటల్లో చర్యలు తీసుకుంటామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే సంకల్పంతో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇండ్ల మంజూరు, చెల్లింపుల విషయంలో అవినీతికి పాల్పడితే ఉపేక్షించబో మని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల సమస్యలు, సందేహాల కోసం ప్రారంభించిన కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదులపై శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని మంత్రి సమీక్షించారు. హౌసింగ్ కార్పొరేషన్ ఎమ్‌డీ వీపీ గౌతమ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్ (సీజీజీ) ఎడిజీ సంగ్రామ్ సింగ్ పాటిల్‌తో కలిసి మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఏయే అంశాలపై కాల్ సెంటర్‌కు ఫిర్యాదులు వస్తున్నాయంటూ మంత్రి ఆరా తీశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు లబ్దిదారుల నుంచి లంచమడిగే ఇందిరమ్మ కమిటీ సభ్యులను తక్షణం కమిటీ నుంచి తొలగించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

దీనికి సంబంధించి సూర్యాపేట జిల్లా మధిరాల మండలం పోలుమల్ల గ్రామంలో కొండ లింగయ్య అనే వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం పదివేలు డిమాండ్ చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు సత్తెయ్యను, జనగాం జిల్లా దేవరుప్పల మండలం పడమటి తండాలో శివమ్మ అనే లబ్దిదారు నుంచి రూ.30వేలు ఇవ్వాలని గ్రామ పంచాయితీ సెక్రటరీ డిమాండ్ చేశారంటూ ఈ సందర్భంగా పేర్కొన్నారు. వీటిపై పూర్తిస్థాయి విచారణ జరిపి 24 గంటల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఖమ్మం, జగిత్యాల, కొత్తగూడెం, ఆదిలాబాద్ జిల్లాల్లో ఇండ్లు మంజూరు కాని ఆ నలుగురికి వారి ఖాతాలో నిధులు జమ చేసిన గ్రామ పంచాయితీ సెక్రటరీలను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణ దశలను బట్టి ప్రతి సోమవారం నిధులను విడుదల చేస్తున్నామని తెలిపారు.

అయితే కొన్ని బ్యాంకులు ఈ నిధులను లబ్దిదారుల ఖాతాలో జమచేసి పాత బకాయిల కింద జమ చేసుకుంటున్నాయని చెప్పారు.

# ప్రైవేట్ పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయుల ఎన్నిక

**రాయపర్తి/సెప్టెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):** గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా వడుప్సా అన్ ఏడెడ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రతి పాఠశాల నుండి ఉత్తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఎన్నుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా మండలంలోని లహరి పబ్లిక్ స్కూల్ నుండి పి భాగ్యలక్ష్మి,కే జ్యోతి,శ్రీ మహాత్మా హై స్కూల్ నుండి జీ లావణ్య, పి రవీందర్,ఆర్ కిరణ్, సరస్వతి, పెరికేడ్ గ్రామంలోని విద్యానికేతన్ నుండి కే శిరీష,ఎం రజిత,కాట్రపల్లి గ్రామంలోని సెయింట్ మేరీస్ స్కూల్ నుండి ఎం రమేష్,బి సరిత,కే వెంకట్ రెడ్డి లు ఉత్తమ


కె. జ్యోతి


పి. భాగ్యలక్ష్మి


జి. లావణ్య


బి. సరిత


కె. వెంకటరెడ్డి


పి. రవీందర్


ఎమ్. రమేష్


ఎమ్. రజిత


కె. శిరీష


ఆర్. కిరణ్

ఉపాధ్యాయ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్టు మండల ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు తంగేళ్ల రవి చందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వడుప్సా ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని ప్రైవేట్ పాఠశాలల నుండి 18 వ తేదీన ఎంపికైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ట్రస్మా కార్యవర్గం చే, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సన్మానించడం జరిగిందని అన్నారు. ప్రైవేట్ యజమాన్యాలు వీరిని అభినందించారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ యజమాన్య సభ్యులు తంగెళ్ల రవి చందర్ , ఉమారాణి, శిబు పాల్ ,సోమయ్య ,కుంట రమేష్, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, రమేష్, రాము ,శంకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**రాయపర్తి/ సెప్టెంబర్19 (జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 22 నుండి నిర్వహించే దేవి నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ను శుక్రవారం ఉత్సవ నిర్వాహకులు పాల్వంచ కోటేశ్వర్ ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల రంగా చార్యులు తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఉత్సవ నిర్వహకుడు పాల్వంచ కోటేశ్వర్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా దేవి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ చేసుకోవడం సంతోషాదాయకం అని అన్నారు. దేవి నవరాత్రి ఉత్సవాలలో గ్రామస్థుల,యువజన సంఘాల సహకారం మరువలేనిదని అన్నారు. గ్రామంలో యువకులు, మాలలు ధరించి,కంకణాలు కట్టుకొని నియమ,నిష్టలతో అమ్మవారిని పూజించడం జరుగుతుందని అన్నారు. నవరాత్రులు ప్రతీ రోజు ఒక్కో రూపంలో ప్రత్యేకమైన అలంకారాలలో, వైవిధ్యమైన ప్రసాదాలతో నైవేద్యలు సమర్పించి పూజిస్తామని తెలిపారు. చివరి రోజు శోభయాత్ర తో గ్రామంలోని ప్రధాన వీధులలో అమ్మవారిని ఊరేగిస్తూ మంచి నీళ్ల చెరువులో నిమజ్జనం చేసి ఉత్సవవానికి ముగింపు పలికి మాల,కంకనాలను విసర్జన కావిస్తారని అన్నారు. ఈ నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 22 నుండి ప్రారంభమై అక్టోబర్ 3 తో ముగుస్తుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని అన్నారు ఈ కార్యక్రమం లో ఉత్సవ నిర్వాహకులు ఎనగందుల శ్రవణ్ కుమార్,పింగిలి సాగర్, బైరి వరుణ్ కుమార్,కళ్యాణ్, సందీప్,గోరెంట్ల ప్రభాకర్, కుంట రాజు, వినయ్, నాగరాజు,సచిన్, వంశీ, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో కు సత్తుపల్లి ఖనిజాలు....





**సత్తుపల్లి/సెప్టెంబర్19(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి లో అరుదైన ఖనిజాలు ఉన్నట్లు ఇస్రో శాస్త్రవేత్తలు గుర్తించారు. అంతరిక్ష పరిశోధన పరికరాల తయారీకి ఉపయోగపడే స్కానియం, స్ట్రాన్సియం, నియెడయేమియం వంటి కన్జాల కోసం సింగరేణితో ఇస్రో చేతులు కలిపింది. ఇక్కడ బొగ్గుతో పాటు సిలికా, ఐరన్, బేక సైట్ కనిజాలు కూడా లభ్యమవుతున్నాయి. వీరి సహకారం అంతరిక్ష పరిశోధనకు ఎంతో ఉపయోగపడుతుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు సింగరేణి ఖనిజాలు తవ్వకంలోకి ప్రవేశించడం శుభ పరిణామం.

తెలంగాణ బొగ్గు బ్లాక్ లను ఈ ఆక్షన్ లో చేర్చాలి.

సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకన్న జాదవ్ ఢిల్లీలోని బొగ్గు గనుల మంత్రిత్వ శాఖలోని ఉన్నతఅధికారులతో సమావేశమయ్యారు. అక్టోబర్–2025 లో జరిగే బొగ్గు బ్లాక్ ఈ – ఆక్షన్ ప్రక్రియ పై సింగరేణి సంస్థ తరపున తెలంగాణ ప్రాంతంలోనిబొగ్గు బ్లాక్ లను ఈ – ఆక్షన్ లోచేర్చాలని ఈ సమావేశంలో మళ్లీ ప్రస్తావించారు. సింగరేణి సంస్థ మాత్రమే కాకుండా రాష్ట్రానికి, దేశానికి ప్రయోజనం కలుగుతుందన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజి మంత్రి ఎర్రబెల్లి



**రాయపర్తి/సెప్టెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి కూతురు పరుపాటి తేజస్విని రెడ్డి నూతన వస్త్ర ఫలా పుష్పలంకరణ కార్యక్రమం హైదారాబాద్ లోని సనత్ నగర్ వైభవం బ్యాంకట్ హాల్ లో జరగగా శుక్రవారం మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్ రావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూసల మధు, ఎలా మంచ శ్రీనివాస్ రెడ్డి, లేతాకుల మధుకర్ రెడ్డి, లేతాకుల రంగారెడ్డి,తాళ్లపల్లి సంతోష్ గౌడ్, గారే నర్సయ్య,ఐత రాంచందర్, చిలువేరు సాయి, పోగులకొండ వేణు, సంకినేని ఎల్ల స్వామి,చందు రాము,తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలు విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన భాజపా నేతలు





**సత్తుపల్లి/సెప్టెంబర్19(జర్నలిస్ట్ వార్త):** ఆపరేషన్ సింధూర్ పై డ్రాయింగ్ వ్యాసరచన పోటీల విజేతలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సూచన మేరకు సత్తుపల్లి మండల బీజేపీ అధ్యక్షులు సాలి శివకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో ఆపరేషన్ సింధూర్ పై డ్రాయింగ్ వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ.చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ బీజేపీ జాతీయ పార్టీ పిలుపుమేరకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని దానిలో భాగంగా మెగా బ్లడ్ క్యాంపు, స్వచ్ఛభారత్, మొక్కలు నాటే కార్యక్రమం తోపాటు ఆపరేషన్ సింధూరపై డ్రాయింగ్ వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆపరేషన్ సింధూర్ పై అవగాహన రావటం కోసం యువతలో దేశభక్తిని పెంపొందించడంతోపాటు, జాతీయ భవాని నెలకొల్పే ప్రయత్నంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. .ఈ కార్యక్రమంలో సేవపక్షం సత్తుపల్లి రూరల్ కన్వీనర్ వసంతరావు, కో కన్వీనర్లు రహం తుల్లా, ఎస్ కె సుబానీ ,మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ, నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు జోనల్ గద్ద నరేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పాల నాగ సురేందర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ మెరుగు శేషగిరిరావు, మాజీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, కిష్టాపురం కన్వీనర్ దారావత్ రామారావు, సీనియర్ నాయకులు, భీమిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వందనం భాస్కరరావు, తమ్మి నరసింహారావు,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సేవ పక్వాడలో భాగంగా స్వచ్ఛభారత్



**తల్లాడ/సెప్టెంబర్19(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ పరిధిలోని పలు నివాసాల వద్ద సేవ పక్వాడలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చల్లా నాగులు, స్వచ్ఛ భారత్ కన్వీనర్ తమ్మిశెట్టి కృష్ణ పార్టీ సభ్యులతో కలిసి రోడ్ల పక్కన ఉన్న చెత్తను, రోడ్లను చీపురులతో పంచాయతీ కార్మికులతో కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చల్లా నాగులు మాట్లాడుతూ బిజెపి పార్టీ ప్రజలకు అన్ని వేళలు అందుబాటులో ఉండి ప్రజల యొక్క చిన్నచిన్న అవసరాలు తీరుస్తూ ప్రతి గ్రామానికి స్వచ్ఛభారత్ గా మార్చాలని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు స్వచ్ఛభారత్ లో పాల్గొని పరిసరాలన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎంతో మంచి ఆలోచనలతో ప్రారంభించిన స్వచ్ఛభారతను ప్రతి ఒక్కరు విజయవంతం చేసి సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాయల్ రమేష్ మండల కార్యదర్శి చల్లా నరేష్ మండల ఉపాధ్యక్షులు గొల్లమందల నరేష్ మండల ట్రెజరీ యద్దనపూడి శ్రీనివాసరావు నియోజకవర్గ నాయకులు సంగీతం సాయి చందు చౌడ నాగేశ్వరరావు యువ మోర్చా నాయకులు కటిక నరసింహారావు చల్లా రాము పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం
# 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**మాంకాల యాదగిరి, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ - పుల్ల మల్లయ్య రాష్ట్ర ప్రచార కార్యదర్శి**





**భూపాలపల్లి బ్యూరో/సెప్టెంబర్19(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువ సంఘం (1033/77) యొక్క కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం భూపాలపల్లి జిల్లా ఇంకార్జ్ అరికే రాజయ్య ఆధ్వర్యంలో భూపాలపల్లీ జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం యొక్క 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ( వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్) పరిధిలో ఈనెల 21వ తేదీన హనుమకొండ లో జరిగే ఆవిర్భావ దినోత్సవానికి ఆయా జిల్లాలోని గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర శాఖ ప్రతినిధులు హాజరై విజయ విజయవంతం చేయాలని, ఆయా శాఖలో అనేక ఉత్తమ సేవలు అందించిన సభ్యులకు సన్మానం, ప్రతిభ పురస్కారాలు ఉంటాయి, కావున ఆయా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు తగిన సమాచారం అందించాలని, అన్ని గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు, మండల శాఖల,జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు, నీలిరంగు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం 1033/77 రిజిస్ట్రేషన్ నెంబర్ గల జెండా ఆవిష్కరణ చేసుకొని, హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే కార్యక్రమంలో పాల్గొనాలన్నారు, ఇంకా ఈ కార్యక్రమంలో ఆరపాక రాకేష్, వెంకటేశ్వర్లు,సునీల్ లు పాల్గొన్నారు.

### ఘనపురం మండల కేంద్రంలో....

ఘనపురం మండల కేంద్రంలో మండల అద్యక్షులు శనిగరపు రాజేందర్ అధ్వర్యంలో స్తానిక అంబేద్కర్ భవనం వద్ద కరపత్రాల ఆవిష్కరణ నిర్వహించారు. అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఇన్చార్జి అరకొండ రాజయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు తిక్క సంపత్, కల్లు గీతా కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్, ఎమ్మార్పీఎస్ మాజి మండల అద్యక్షులు దూడపాక శ్రీనివాస్, డీఎస్పీ జిల్లా ఉపాద్యక్షులు కండే రవి, మండల కాంగ్రెస్ పార్టి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఎలుకపై రమేష్,మైనారిటీ సెల్ జిల్లా నాయకులు ఎం డి సైదులు, ఇంజపెల్లి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు దూదపాక పున్నాంలు పాల్గొన్నారుకుమ్మరి రవి,షణిగారపు ఆనందం,ఆలూరి మొగిలి, దూడపాక పైడయ్య,ఆలూరి సుధాకర్,మూల రఘు,ఎలుకపల్లి నవీన్,అక్కాపాక సుమన్,బోనాల రవి, చిలువేరి దయాకర్,పామర్ల సంపత్,అరపాక రాజేష్ లు పాల్గోన్నారు.

# నూతన బాధితులు స్వీకరించిన తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి




తల్లాడ/సెప్టెంబర్20(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండల నూతన తహసీల్దార్ గా టీ.కరుణాకర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనల మేరకు తాను విడుదులు నిర్వహింస్తానని, రెవెన్యూ సంబందించిన సమస్యలు సత్వరమే పరిష్కారం చేస్తానన్నారు.

# బిఆర్ఎస్ ధర్మసాగర్ మండల యూత్ ఉపాధ్యక్షుడు బోళ్ల భరత్ జన్మదిన వేడుకలు ఘనంగా



**హనుమకొండ బ్యూరో /సెప్టెంబర్19(జర్నలిస్ట్ వార్త)**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ధర్మసాగర్ మండల మాజీ ఉపాధ్యక్షులు బోళ్ల భరత్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు గుడి వెనుక దేవేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వేడుకల సందర్భంగా భరత్‌కు శాలువా కప్పి సన్మానం చేసి, కేక్ కట్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులు, యువకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుడి వెనుక దేవేందర్, అంబటి విష్ణువర్ధన్ రాజు, దేవనూర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సురుగురి విజయ్, నాగరాజు, సందీప్, శశి, మహేందర్, రామకృష్ణ, వంశీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట సర్కిల్ పరిధిలో వరుస రోడ్డు ప్రమాదాలు..

## పట్టించుకోని సంబంధింత అధికారులు..

## ప్రమాద నివారణకు చేరియాలేవి..?

**ప్రయాణికుల రక్షణకు ఎవరు చర్యలు తీసుకొంటారు...? పాలకులు ప్రజలకు సమాధానం చెప్పాలి...**



వర్ధన్నపేట డిసి తండా వద్ద రోడ్డు ప్రమాదం తల్లి రేషన్ అక్కడికక్కడే మృతి..
కుమారుడు తుకారం తీవ్ర గాయాలు

**వర్ధన్నపేట/సెప్టెంబర్19(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట సర్కిల్ పరిధిలో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. గత రెండు రోజుల క్రితం(బుధవారం) మున్సిపల్ కేంద్రం లోని ఆల్ ఫోర్ స్కూల్, తిరుమలయపల్లి క్రాస్ వద్ద టీ వి ఎస్ ఎక్సెల్ పై వెళ్తున్న భూక్య పాప (48) అనే వ్యక్తిని క్రాస్ దాటుతుండగా బైక్ ఢీ కొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి స్థానికులు 108 లో ఎంజీఎం ఆసుపత్రి కి తరలించారు. గురువారం రోజు వర్ధన్నపేట డిసి తండా వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. తల్లి కొడుకుల ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఆయిల్ ట్యాంకర్ ఢీకొట్టడంతో తల్లి రేషన్ అక్కడికక్కడే మృతి చెందాడు కుమారుడు తుకారం తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం రోజున రాయపర్తి మండలం మైలారం బస్ స్టాప్ సమీపంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పై లారీనిఢీకొని గట్ల సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు.వరుసగా మూడురోజులు జరిగిన ప్రమాదాలలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు.మిగిలిన క్షత గత్రు లను వరంగల్ లోని ఏం జీ ఏం ఆసుపత్రి కి తరలించారు.



, తిరుమలయపల్లి క్రాస్ వద్ద టీ వి ఎస్ ఎక్సెల్ పై వెళ్తున్న భూక్య పాప (48) అనే వ్యక్తిని క్రాస్ దాటుతుండగా బైక్ ఢీ కొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి



108లో తరలిస్తున్న దృశ్యం



రాయపర్తి మండలం మైలారం బస్ స్టాప్ సమీపంలో లారీనిఢీకొని గట్ల సత్యనారాయణ మృతి

### హైవేపై హటాత్ మరణం...

రోడ్డు ప్రమాదంలో హటాత్ మరణం ప్రయాణికులను ఒక్కిరి బిక్కిరి చేస్తుంది. ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి వస్తుందని చెబుతున్నారు.



### పట్టించుకోని సంబంధింత అధికారులు...?

ప్రయాణికుల ప్రాణాలు పిట్టాల్లా రాలిపోతుంటే సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించికోవడం లేదు. వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారి లో అడుగులోతు గుంతలు వంద సంఖ్యలో ఏర్పడ్డాయి ఈ మాసంలో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగా సభ ఏర్పాటు చేసింది. రాష్ట్ర రాజకీయ్యని షాశించే నాయకులు మంత్రులు సంబందించిన ప్రజా ప్రతి నిధులు భారీ సంఖ్యలో వచ్చిన రోడ్డు లో ఏర్పడిన గుంతలను తాత్కాలికంగా చీప్స్ తో గుంతలు పుడ్చారు. అధికాస్తా రేడు మూడు రోజుల్లో కురిసిన వర్షాలకు, ప్రయాణికుల కళ్ళలో దుమ్ము దూళితో ఆగుపడకుండా పోయింది. మల్లి ఎప్పటిలాగే గుంతలమయంగా మారింది.

అప్పటినుండి సంబందించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పలుమార్లు అదే రోడ్డునుండి ప్రయాణాలు చేస్తున్న ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలు తీసుకోలేదు....

### రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సులు కరువు....?

ప్రమాదాల నివారణకు తీసుకో వాల్సిన జాగ్రత్తలను పాటించకపోవడం తో ప్రయానికుల ప్రాణాలు రెప్పపాటున అవిరై పోతున్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని రవాణాధికారులు. రోడ్డు భద్రతా అవగాహనా సదస్సు నిర్వహించాడం కరువై పోయిందని ప్రయాణికులు వాపోతున్నారు. మద్యం సేవించి వాహనాలను నడపడంతో ఎక్కువగా



ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయని. వాహనాలు నడిపే వారు జాగ్ర త్తలు తీసుకోవాలని చెప్పే అధికారులే కరువైపోయారు. అతి వేగం, ఓవర్ లోడ్, అజాగ్రతతో ప్రమా దాలు సంభవిస్తున్నాయని పెద్ద వాహనాలకు సూచనలు చెప్పే వారే లేరు. ద్విచక్ర వాహనదారులు హెల్మె ట్, కారు నడిపే వ్యక్తులు సీటు బెల్టు విధిగా ధరించాలని సూచించేవారు కరువైపోయారు. ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ ప్రమాదాలు జరగడంతో పాటు చట్ట ప్రకారం నేరమని, మైనర్లు వాహ నాలను నడప కూడదని తెలియజెప్పె అధికారులు కనిపించడం కరువైపోయింది. కనీసం సర్కిల్ పరిధిలోనైనా చట్టం బంధువులు నివారణ చర్యలు, అవగాహనా సదస్సులు ఏర్పాటు చెయ్యలేదు.

### జిల్లా అధికారులు చొరవ చూపితే సరి...

వరంగల్ ఖమ్మంహైవే రోడ్డులో గుంతలు, దెబ్బతిన్న బాగాలను త్వరిత గతిన పూడ్చి ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలని కోరుచున్నారు. రోడ్డు భద్రత అధికారులు, అవగాహనా సదస్సులు ఏర్పాటు కోసం కృషి చెయ్యాలని వేడుకొంటున్నారు. సూచిక బోర్డులు, లాంటివి ఏర్పాటు చెసి ప్రజల ప్రాణాలు కాపాడేవిదంగా ప్రణాళికలు వెయ్యాలని, శాశ్వత పరిష్కారం చూపాలని వర్ధన్నపేట సర్కిల్ వాసులు కోరుకుంటున్నారు.

# రైతులు ఎరువుల కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్**



**హనుమకొండ బ్యూరో/ సెప్టెంబర్19(జర్నలిస్ట్ వార్త):** వానకాలం సాగు సీజన్లో రైతులు ఎరువుల కొరతపై ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు జిల్లాలో యూరియా పంపిణీ సజావుగా జరుగుతుందని, రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు హనుమకొండ జిల్లా ధర్మసాగర్. మండలంలోని పిఎసిఎస్ అమ్మక కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేసిన అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన వివరించినట్లు ధర్మసాగర్ పిఎసిఎస్లో 10 మెట్రిక్ టన్నులు, ధర్మపురం గణేష్ ఫర్టిలైజర్స్లో 10 మెట్రిక్ టన్నులు, సోమాదేవరపల్లి విష్ణుప్రియా ఫర్టిలైజర్స్లో 5 మెట్రిక్ టన్నులు, నారాయణగిరి హనుమాన్ ట్రేడర్స్లో 5 మెట్రిక్ టన్నులు, దేవనూరు ప్రవీణ్ చారి ఫర్టిలైజర్స్లో 5 మెట్రిక్ టన్నులు, రాపాకపల్లి వెంకటేశ్వర అగ్రిమార్ట్లో 5 మెట్రిక్ టన్నులు పంపిణీ అయ్యాయి. మొత్తం 40 మెట్రిక్ టన్నుల యూరియా ఈరోజే రైతుల అవసరాలకు చేరిందని తెలిపారు.భవిష్యత్తులో రైతులకు ఎరువుల కొరత లేకుండా మరిన్ని నిల్వలు కేంద్రాల ద్వారా అందుబాటులోకి వస్తాయని రవీందర్ సింగ్ హామీ ఇచ్చారు. రైతులు ఎటువంటి అనుమానాలు లేకుండా సాగు పనులు కొనసాగించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పాలకుర్తి రాజేష్, సాంకేతిక వ్యవసాయ అధికారి అఫ్జల్ పాషా, సొసైటీ కేంద్ర ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# సేవే ప్రథమ లక్ష్యంగా ముందుకు సాగాలి

**ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్**




**నర్సంపేట సెప్టెంబర్ 19( జర్నలిస్టు వార్త):** విద్యార్థులు సేవే ప్రథమ లక్ష్యంగా ముందుకు సాగాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో నేషనల్ సర్వీస్ స్కీమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ లో నమోదు చేసుకోవడం ద్వారా సమాజం పై అవగాహన ఏర్పడి సమాజసేవలో భాగమవుతారని ఈ కాలంలో ఏది ఆశించకుండా సేవ చేయడం చాలా కష్టమైన పని అని,ఏలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఈ రోజులలో సేవే ప్రథమ లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటరీ అందరికీ శుభకాంక్షలు తెలియజేస్తూ సేవలో ముందుకు సాగాలని తల్లిదండ్రుల పేర్లను కళాశాల పేరును ముందుండి నడిపియాలని కోరుకున్నారు. ఎన్ఎస్ఎస్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా సేవాభావం విద్యార్థులలో ఇముడుతుందని మంచితనం, మానవత్వంతోపాటు ఎన్ఎస్ఎస్ రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో పథకాలను సాధించవచ్చు అని ఎన్ఎస్ఎస్ జాతీయస్థాయి శిబిరాలలో పాల్గొనే అవకాశం కల్పిస్తుందని ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలలో కూడా ప్రత్యేక కోటా సీట్లు ఉంటాయని కావున విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎం రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట ఎన్ఎస్-ఎస్ లో ముందున్న విషయాన్ని తెలియజేస్తూ గత సంవత్సరం సాధించిన విజయాలను నిర్వహించిన ప్రోగ్రామ్స్ ని రాబోయే రోజులలో చేసే ప్రోగ్రాం ప్రణాళికలను తెలియజేశారు. కా ర్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంధ్య, అకాడమీక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, డాక్టర్ రాజీరు, శ్రీమతి గ్లోరీ, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# నందీశ్వరునికి ఏక కాల హారతి



**ఐనవోలు/సెప్టెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):** ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానము నందు బహుళ త్రయోదశి సందర్భంగా శుక్రవారం ప్రదోషకాలం లో నందీశ్వర స్వామికి పంచామృతాలతో అభిషేకం చేయడం జరిగినది. ఏక కాలం లో శ్రీ స్వామి వారికి, హారతి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, చైర్మన్ కమ్మగాని ప్రభాకర్ గౌడ్,ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ,విక్రాంత్ వినాయక్ జోషి, అర్చకులు నందనం భాను ప్రసాద్, మధు శర్మ మరియు భక్తులు అర్చక సిబ్బంది ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

# డిసి తాండా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**వృద్ధ మహిళ మృతి- కుమారుడు గాయాలు**

**వర్ధన్నపేట/సెప్టెంబర్ 19( జర్నలిస్ట్ వార్త)** జిల్లాలోని తొర్రూరు మండలం డిసి తాండా దుర్గమ్మ ఆలయం సమీపంలో గురువారం రాత్రి భయానక రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒక వృద్ధ మహిళ మృతిచెందగా, ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు.వివరాల్లోకి వెళ్తే%ౌ% తొర్రూరు మండలం కొమ్మనపల్లి తాండాకు చెందిన గుగ్గులోత్ రేషన్ (వయసు 67) తన కుమారుడు తుకారాం (వయసు 40)తో కలిసి సెప్టెంబర్ 18వ తేదీ రాత్రి ఏడున్నర గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై తొర్రూరుకు బయలుదేరారు. డిసి తాండా వద్ద మలుపులో వరంగల్ వైపు నుండి వచ్చిన ఒక చమురు బండి వారి వాహనాన్ని ఢీకొట్టింది.దీంతో రేషన్ అక్కడికక్కడే మృతిచెందగా, కుమారుడు తుకారాం భుజానికి గాయమైంది. గాయపడిన అతన్ని వరంగల్ మహాత్మాగాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని వర్ధన్నపేటలోని శవగృహానికి తరలించారు.మృతురాలి భర్త గుగ్గులోత్ నాము (వయసు 68) ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బండి నడిపిన తాళ్ల సైదులు (చిలుకూరు, సూర్యాపేట జిల్లా)ను అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు తెలిపారు.

# పరకాలలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**పరకాల/సెప్టెంబర్19(జర్నలిస్ట్ వార్త):** పరకాల పట్టణం పరిసర గ్రామాల ప్రజలకు స్వేరోస్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ఈ నెల 21న ఆదివారం నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్వర్ణ గార్డెన్స్, అంబేడ్కర్ విగ్రహం దగ్గర ఈ శిబిరం జరగనుంది.

నిరుపేదలు, ధనికులు అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే ఈ క్యాంప్లో గుండె, క్యాన్సర్, గైనిక్తో పాటు వివిధ ఆరోగ్య సమస్యలపై నిపుణ వైద్యులు పరీక్షలు చేసి సలహాలు ఇవ్వనున్నారు. మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్స్ హైదరాబాద్ సహకారంతో, గుండె వ్యాధి నిపుణుడు డాక్టర్ చంద్రమోహన్ స్వేరో మేకలతో పాటు పలువురు నిపుణులు పాల్గొననున్నారు.సీజనల్ వ్యాధులు, కలుషిత ఆహారం, గాలి, నీరు కారణంగా ప్రజలు బాధపడుతున్న పరిస్థితుల్లో ఈ శిబిరం ద్వారా కొంతమందికి అయినా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం ఒంటేరు చక్రి స్వేరో సారథ్యంలో, బొచ్చు రాజు, బొచ్చు చిన్నికృష్ణ, పెండ్యాల రవీందర్, మంద మనోజ్, శనిగరపు శ్రీనివాస్, సావటీ నిరంజన్, దుప్పటి లెనిన్, కోడెపాక సనత్, ఎల్తూరి సుభద్ర శ్యామల శ్రీనివాస్ దంపతులు, కోకిల కిరణ్ తేజ్, శనిగరపు సాజన్, శనిగరపు రాజేంద్రప్రసాద్, బుస్స నితిన్, ఒంటేరు మనోహర్, ఒంటేరు శ్రవణ్, పరకాల పట్టణ స్వేరోస్ సహకారంతో నిర్వహిస్తున్నారు.

వివరాలకు :75695 98999 (ఒంటేరు చక్రి),
99661 86075 (బొచ్చు రాజు),99890 47325 (బొచ్చు చిన్నికృష్ణ),
96761 66242 (పెండ్యాల రవీందర్),87905 27964 (మంద మనోజ్).

